# హనుమ - రావణ సంవాదం





ఈ పద్యపాట కూడ దసరాల్లో పాడేది. చల్లపల్లిలో ఉన్న మా పెద్ద మేనమామ కాశీభట్ల సత్యనారాయణ ప్రసాద్ గారి చలవ వల్ల సంపాదించిన పాట ఇది. వాళ్ళ చిన్నప్పుడు దసరాల్లో పాడుకున్న సంత సందడి పాటల్లో ఆయనకి గుర్తు ఉన్నంత మటుకు రాసి ఇచ్చారు..అది మీ ముందుకు తీసుకుని వచ్చాను.

సీతమ్మని అపహరించినప్పుడు , మన హనుమన్న లంకాపురి ప్రవేశం చేసి రావణుని సభకి రాక్షసులు బంధించి తీసుకుని పోగా, వారిద్దరి మధ్య సంవాదం పద్య రూపంలో ఇదిగో...

ఇక చదువుకోండి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

యేదేశ పరుడవో |యేదేశ |యేరాజు బంటువో
యెందుండి వస్తపిర వోరీ వనచరీ ||యెందుండి||
స్రుంగారి వనములో సీతమ్మ వుందనీ
సూడబోయొస్తిరావోరీ

యేడేడు సముద్రాలు ||యేడేడు ||యేకమైపారంగ
నువ్వెట్ల వస్తివిర వోరీ వనచరీ || నువ్వెట్ల ||
నీకేడు సముద్రాలు నాకేడు కలవలు
యెనికి లగుపుతో వస్తినిర వోరీ

యేటి గట్టున వుండే ||యేటి || మేటీ కుంబాకర్ణ
డ్వాడెట్ల రానిచ్చెరా వోరీ వనచరీ || వాడెట్ల ||
యేటి గట్టున వుండె మేటి కుంబాకర్ణ
మెదడెల్ల దొక్కొస్తిరా వోరీ

గవిని గాసేవోళ్ళు గవిని || వాళ్ళెట్ల ||
సినలంకి పెదలంకి రానిచ్చిరా వోరీ వనచరీ || వాళ్ళెట్ల ||
లంకిణీ చెయ్యిబట్టి కంకణము యమబులి మి
యమలోకమంపిస్తిరా వోరీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

నీయంటి బలశాళ్ళు || నీయం ||
నీయంటి మొనగాళ్ళు యింగెంద
రుందరోరీ వనచరీ || యింగెంద ||
నాయంటి బలశాళ్ళు నాయంటి దాసర్లు
కోటాన కోట్లురా వోరీ

మాటి మాటికి నన్ను మాటి మాటికి నన్ను
వోరోరి అంటావు యేరాజు బంటువురా వోరీ || యేరాజు||
శ్రీరామ బంటుణ్ణి మా రాజు సుగ్రీవు
అంజనా తనయుడు అను మన్న నా పేరు వోరీ

మీ పట్నా మూలోన మీ పట్న మూలోన
ఇట్లాంటి రచ్చలో యెన్నెన్ని గలవురా వోరీ || ఎన్నెన్ని ||
మా పట్న మూలోన మా పట్న మూలోన
ఇట్లాంటి రచ్చలు జాలారి బండలేర వోరీ

మీ పట్న మూలోన మీ పట్న మూలోన
ఇట్లాంటి మేడలూ యెన్నెన్ని గలవుర వోరీ || యెన్నెన్ని ||
మా పట్న మూలోన మా పట్న మూలోన
ఇట్లాంటి మేడలూ బొమ్మరింద్లే నేర వోరీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com

మీ పట్నమూలోన మీ పట్నమూలోన
ఇట్లాంటి వనములూ యెన్నెన్ని గలవుర వోరీ || యెన్నెన్ని ||
మా పట్నమూలోన మా పట్నమూలోన
ఇట్లాంటి వనములు కూరాకు పాదులేర వోరీ

Keywords: Hanuma Ravana Samvadam, Dasara Padyalu, Telugu Padyamulu

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com